క్లుప్తంగా

నూతన కార్యవర్గం



బీడీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

సిరిసిల్లటౌన్: జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా మూశం రమేశ్, అధ్యక్షుడిగా శ్రీరాముల రమేశ్ చంద్ర ఎన్నికయ్యారు. పట్టణంలో జరిగిన యూనియన్ మహాసభల్లో కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సూరం పద్మ, కోశాధికారిగా జిందం కమలాకర్, ఉపాధ్యక్షులుగా దాసరి రూప, కావేటి సత్యం, లక్ష్మణ్, కార్యదర్శిలుగా బెజుగం సురేశ్, బోనాల లక్ష్మి, కీసరి పుష్పల, కమిటీ సభ్యులుగా మాడుగుల మల్లయ్య, సప్న, లింగంపల్లి జ్యోతి,గురజాల మమత, సు లో చన, వాణి,మానస తదితరులను ఎన్నుకున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సిరిసిల్ల అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్యాస్ కనెక్షన్‌ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఎన్నికల్లో హామీ ప్రకారం రూ.10వేల వేతనం అమలుచేయాలన్నారు. జిల్లా మధ్యాహ్న భోజన సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, కార్మికులు బాలమణి, మ్యాకల కవిత, గడప సంధ్య, మెరుగు బాబాయ్, రెడ్డిమల్ల లక్ష్మి, కర్నె సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శంకర్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, శకుంతల, కరుణ, ప్రసాద్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కోనరావుపేట: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి చిరంజీవి అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి సుద్దాలలో సోమవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వర పీడితులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు స్రవంతి అన్నారు. పట్టణ పరిధి ఒకటో వార్డు రగుడులో తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వార్డు ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు శ్రావణి, అనిత, ఆశావర్కర్లు, కళ, లలిత, వార్డు ఆఫీసర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన



కోరెంలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఎంఏవో

బోయినపల్లి: మండలంలోని కోరెంలో రైతుల పత్తి చేలను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు ఎంఏవో ప్రణీత తెలిపారు. వేరు కుళ్లు లక్షణాలు మొక్క ఎండిపోయి, గుంపులు గుంపులుగా మొక్కలు పై నుంచి కిందికు వాడిపోయి వేలాడుతుంటాయన్నారు. నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెండేజిం 1 గ్రాము లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలని తెలిపారు. ఆమె వెంట ఏఈవో లక్ష్మణ్, రైతులు ఉన్నారు.









ప్రత్యేక పూజలు..
కుంకుమార్చనలు

సిరిసిల్లటౌన్: కార్మికక్షేత్రం పులకించింది. అండాళమ్మ తిరునక్షత్ర ఉత్సవంతో పాటు శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, విద్యానగర్ భక్తాంజనేయ ఆలయాల్లో అండాళమ్మ తిరునక్షత్ర ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ రాజశ్యామల, శ్రీ వారాహి, లలితా త్రిపుర సుందరీ, అష్టలక్ష్మి సహిత లక్ష్మీ నారాయణ ఆలయాల 4వ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. 1100 మంది మహిళలతోమ శ్రీలతిత త్రిపుర సుందరికీ బిళ్వార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సంస్థాపక అధ్యక్షుడు రాచ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.





మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



ముస్తాబాద్ : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

గంభీరావుపేట: జిల్లా కేంద్రంలో ఈనెల 30న జిల్లా మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల మాదిగల ఐక్యవేదిక నాయకులు కోరారు. సోమవారం మండలకేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించి సన్మాన మహోత్సవ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాలోని మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల నాయకులు బరుకుటం తిరుపతి, ఇరిగి సందీప్, ఇరిగి పరుశరాములు, ఎర్రొల్ల శ్రీహరి, బండ మీద దేవయ్య, శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, తిరుపతి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మాదిగల హక్కుల సాధనకు ఐక్యంగా నిలవాలని దళిత లిబరేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్దిగారి శ్రీనివాస్ అన్నారు. మాదిగల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈనెల 30న పట్టణంలోని కే కన్వెన్షన్‌లో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. సమావేశంలో ఐక్యవేదిక సభ్యులు గుండెల రాజలింగం, నల్ల బుచ్చయ్య, కట్కూరి ఆంజనేయులు, నాగరాజు, కృష్ణ, వెంకటయ్య, ఎల్లయ్య, మల్లయ్య, బాలయ్య, స్వామి, గణేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: జిల్లాకేంద్రంలో నిర్వహించే మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్ర భాకర్ కోరారు. మండలకేంద్రంలోని మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. మండలంలోని మాదిగ కుల బంధువులందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోచయ్య, బొల్లె దేవయ్య, రాజయ్య, లచ్చయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల కులవృత్తిని కాపాడండి



వినతిపత్రం ఇస్తున్న స్వర్ణకారులు

ముస్తాబాద్: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జ్యువెలరీ దుకాణంపై చర్యలు తీసుకొని స్వర్ణకారుల కులవృత్తిని కాపాడాలని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య విజ్ఞప్తి చేశారు. ముస్తాబాద్ మేజర్ పంచాయతీ ఈవో రమేశ్‌కు సోమవారం విజ్ఞప్తి చేశారు. బాలయ్య మాట్లాడుతూ మండలంలో వందకుపైగా స్వర్ణకారుల కుటుంబాలు కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ముస్తాబాద్‌లో రాజస్తాన్‌కు చెందిన జువెలరీ కంపెనీలు దుకాణాలు పెట్టడంతో ఉద్యమాలు చేశామన్నారు. రిలే దీక్షలు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. సదరు దుకాణానికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని ఈవో రమేశ్ తెలిపారు. శ్రీనివాస్, బ్రహ్మం, వెంకటరమణ, అనిల్, బ్రహ్మచారి, సత్యనారాయణ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

• ఆలయంలో పూజలు

రుద్రంగి: శ్రావణ సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రుద్రంగి మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణమాసం సోమవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. రాజన్నపేటలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. ఉదయం పలు ఆలయాల్లో అర్చనలు, అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ, అర్చకులు రామకోటి రామచంద్రా శర్మ, గుండయ్య శర్మ, వేణుగోపాల్‌చారి, నవీన్‌చారి, కృష్ణమూర్తి శర్మ, దయానంద్ శర్మ, మహిళలు పాల్గొన్నారు.

• స్నేక్ క్యాచర్లను నియమించాలి

వేములవాడ: రాజన్న ఆలయ ప్రాంగణంలో తరచూ భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్న పాములను పట్టుకునేందుకు స్నేక్ క్యాచర్లను నియమించాలని కోరుతూ గడప కిషోర్‌రావు ఈవోకు సోమవారం వినతిపత్రం అందజేశారు.

• వైభవంగా అమ్మవారి జన్మదినం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో సోమవారం గోదాదేవి అమ్మవారి జన్మదిన వేడుకలు ఆండాల్ తిరునక్షత్రం మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్‌చైర్మన్ గంట వెంకటేశ్‌గౌడ్, సన్ని, వెంకన్నగుప్తా, బీటుకూరి నవీన్‌ఆచారి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

• బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్‌గా సివిల్ అసిస్టెంట్ సర్జన్ రఘు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సివిల్‌సర్జన్ అజయ్‌కుమార్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. సూపరింటెండ్‌గా బాధ్యతలు చేపట్టిన రఘుకు ఆరోగ్యకేంద్రం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

• రేషన్ కార్డులు పంపిణీ

ముస్తాబాద్: అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చీకొడు, మొర్రాయిపల్లెలో రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కొండల్‌రెడ్డి, కొండం రాజిరెడ్డి, కొంరయ్య, కొప్పు రమేశ్, శంకర్, హరీశ్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

• బస్సును ఢీకొట్టిన కారు

సిరిసిల్ల క్రైం: పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్ వద్ద ఆగి ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఓకారు ఢీకొట్టింది. టీఎస్ 7 యూబీ 9909 నంబర్ గల బస్సు రోడ్డు పక్కన నిలిపి ఉంచగా అతివేగంతో వచ్చిన కారు ఢీకొట్టగా ముందు భాగం నుజ్జునుజ్జయింది. దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

• రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాగట్లపల్లికి చెందిన చేకూటి నవీన్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. నవీన్ సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిని ఆనుకుని ఎద్దులను మేపుతుండగా, అదే సమయంలో కామారెడ్డి వైపు నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. చికిత్స నిమిత్తం స్థానికులు నవీన్‌ను మండలకేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

• సన్మానం

బోయినపల్లి: బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సత్తయ్య ఏఎస్సైగా ప్రమోషన్‌తో బదిలీ అయ్యారు. ఏఎస్సైగా ప్రమోషన్ పొందిన సత్తయ్యను ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం ఠాణాలో ఘనంగా సన్మానించారు. ఏఎస్సైలు రాజయ్య, మల్లేశం, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాశ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఏఎస్సైగా ప్రమోషన్ పొందిన సత్తయ్య మొదట ఎస్పీ మహేశ్ బీ గీతేను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఇల్లంతకుంట: యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం నిర్వహించిన కమ్యూనిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. సెల్‌ఫోన్లలో లింక్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. గ్రామస్తులు, ఏఎస్ఐ బండారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

చందుర్తి : అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, మహిళా సంఘాల సభ్యులకు పావుల వడ్డీ రుణాలు అందజేయడాన్ని హర్షిస్తూ రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరాజు కనుకరాజు, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు భీంరాజు కల్యాణి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు కనుకరాజు మాట్లాడారు. చింతం ముత్తయ్య, శ్రీనివాస్, తిప్పని నర్సయ్య, పెద్ద శంకర్, తిప్పని లింగయ్య, దుమ్ము శంకర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలో వీహెచ్‌పీఎస్ చేయూత పెన్షన్‌దారుల హక్కుల సాధనకు నిర్వహించిన సదస్సును సక్సెస్ చేసినందుకు జిల్లా వీహెచ్‌పీఎస్ కన్వీనర్ నడిమెల శోభారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 13 హైదరాబాద్‌లో జరిగే దివ్యాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి పుట్ల రవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి, సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు బడుగు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ శివారులోని ఓ గుడిసెలో పేకాటస్థావరంపై పోలీసులు దాడిచేశారు. ఎస్సై ఎం.మోతీరాం తెలిపిన వివరాల ప్రకారం.. గుడిసెలో కొందరు పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామన్నారు. 8 మంది పేకాటరాయుళ్లను పట్టుకొని వారి నుంచి 8 సెల్‌ఫోన్లు, 6 ద్విచక్ర వాహనాలు, ప్లేయింగ్‌కార్డులు, రూ.4,630 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మైనర్లకు వాహనాలు ఇచ్చిన ముగ్గురిపై కేసు

ముస్తాబాద్: మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇచ్చిన ముగ్గురు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ సోమవారం తెలిపారు. మండలంలోని రాంరెడ్డిపల్లె, కొండాపూర్‌లో వాహనాల తనిఖీలు చేపట్టగా తనిఖీల్లో ద్విచక్రవాహనాలు నడుపుతున్న ముగ్గురు మైనర్ల వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనాల యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిర చిట్టివాగు వంతెనపై ఉన్న గుంత ప్రమాదకరంగా మారింది. సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. వర్షాకాలంలో గుంతలో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పలుసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : కిరణ్
ఆర్‌అండ్‌బీ ఏఈఈ, ఎల్లారెడ్డిపేట, సెల్ నంబర్: 9440818864

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

నాణ్యమైన గుడ్లు సరఫరా చేయాలి

- నిబంధనల మేరకే టెండర్ల నమోదు
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్లకల్చరల్: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సరఫరా చేసేందుకు నిబంధనల ప్రకారం టెండర్ దాఖలు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కోరారు. కలెక్టరేట్‌లో కోడిగుడ్ల ప్రొక్యూర్‌మెంట్‌పై ప్రీబిడ్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఏడాదిపాటు సరఫరా చేసే గుడ్లు నాణ్యత ప్రమాణాలతో ఉండాలన్నారు. మూడేళ్ల ఓనర్‌షిప్ ఉన్న పౌల్ట్రీ రైతులు టెండర్ వేసేందుకు అర్హులుగా పేర్కొన్నారు. అగ్‌మార్క్ సర్టిఫికెట్‌తో గత మూడేళ్లలో రూ.5కోట్ల విలువైన గుడ్లు సరఫరా చేసిన అనుభవం ఉండాలని, వార్షిక టర్నోవర్ కనీసం రూ.4కోట్లు ఉండాలని స్పష్టం చేశారు. సరఫరా చేసే మొత్తం గుడ్లలో కనీసం 40 శాతం సొంత పౌల్ట్రీలో ఉత్పత్తి అయి, మిగిలినవి ఇతర పౌల్ట్రీ రైతుల నుంచి పశుసంవర్ధక శాఖాధికారి సర్టిఫికేషన్ చేసి ఉండాలన్నారు. జిల్లాలో ఏడాదికి కోటి 34లక్షల 6వేల 730 గుడ్లు అవసరమని తెలిపారు. నెక్ ధరల ప్రకారం ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందన్నారు. ఆసక్తి గల పౌల్ట్రీ రైతులు రూ.10వేల డీడీతో ఒక్క శాతం ఈఎండీగా రూ.9,38,471 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 7లోపు ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు చేసి, హార్డ్‌కాపీ సమర్పించాలన్నారు. 13న ఫైనల్ బిడ్ తెరుస్తామన్నారు. పశుసంవర్ధక అధికారి రవీందర్‌రెడ్డి, బీసీడీవో రాజమనోహర్‌రావు, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, విద్యాధికారి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఇసుకకు ఎక్కువ అడిగితే ఫిర్యాదు చేయండి

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ట్రాక్టర్ ట్రిప్పునకు రూ.1500లకు ఎక్కువ అడిగితే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా ఇండ్ల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో 8,811 ఇండ్లు మంజూరుకాగా.. 5,011 ఇండ్లు మార్కింగ్ జరిగిందన్నారు. 1,485 ఇండ్లు బేస్‌మెంట్ స్థాయికి, 122 గోడల దశకు, 50 ఇండ్లు రూఫ్ వరకు పూర్తయినట్లు వివరించారు. హౌసింగ్ పీడీ శంకర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్లు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని ప్లకార్డులతో నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బీడీ కార్మికులు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ)జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో బీడీ కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. 8 గంటల పనిదినాన్ని తుంగలో తొక్కి 10 గంటలు కార్మికులు పనిచేయాలని ప్రభుత్వం 282 జీవోను తేవడం సిగ్గుచేటన్నారు. పనిగంటలు పెరగడంతో కార్మికులు మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యానికి గురవుతారన్యానరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులను రోడ్డుపాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయకుండా పనిభారం మోపడం సరికాదాన్నరు. ఇప్పటికైన జీవో నెంబర్ 282 రద్దు చేయాలని లేకపోతే కార్మికులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొక్కుల ప్రసాద్, నాంపల్లి కొమురయ్య, జిందం రమేశ్, మల్లేశం, రాజమౌళి, నల్ల లింగం, లావణ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ పోస్టర్ల ఆవిష్కరణ

కోనరావుపేట: భారత కమ్యూనిస్ట్ విప్లవోద్యమ నిర్మాత, కామ్రేడ్స్ దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభను విజయవంతం చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్ కోరారు. సోమవారం మరిమడ్లలో సంస్మరణ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళ భారతిహాల్‌లో ఈనెల 31న జరిగే కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, విజయ్ శర్మ సంస్మరణ సభకు కర్షకులు, కార్మికులు, మేధావులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలనాక్నరు. గ్రామీణ పేదల సంఘం మండల నాయకులు జింక సుధాకర్. నాయకులు దిలీప్‌కుమార్, తిరుపతి, రాజు, జింక రాజేందర్, వెంగళ అంకయ్య, రాజ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు

ఎల్లారెడ్డిపేట: కోరుట్లపేట వెళ్లే రహదారిలో ఇరుకుగా ఉన్న కల్వర్టు నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన నిధుల నుంచి రూ. 12 లక్షలు సోమవారం మంజూరు చేశారు. మండలంలోని కోరుట్లపేటకు చెందిన స త్యంకు కల్వర్టు పరిస్థితిని వివరించగా, స్పందించిన ఆయన నిధులు మంజూరుచేశారు. నిధులు మంజూరు చేసిన సత్యంకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు తక్షణ సాయం

గంభీరావుపేట: గోరింటాలలో ఇటీవల వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్న వారికి తక్షణసాయం అందించారు. తహసీల్దార్ మారుతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ అంజిరెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి తక్షణ సాయం అందించారు.

గ్యాస్ సిలిండర్ల అందజేత

సిరిసిల్ల అర్బన్ : పట్టణ పరిధిలోని పెద్దూరు, బాబాజీనగర్ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందించిన ఐదు గ్యాస్ సిలిండర్లను కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని కమలాకర్‌రావు నిర్వాహకులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు గడ్డం శంకర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, తిరుపతి, లక్ష్మి, నాయకులు బాలరాజు, తిరుపతి, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువలు శుభ్రం



గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి వచ్చే చింతల చెరువు, మంగమ్మ చెరువు, మసీద్ చెరువులకు సంబంధించిన సాగునీటి కాలువలు చెట్ల కొమ్మలతో నిండిపోయాయి. దీంతో నీరు ముందుకుసాగడం లేదు. దీంతో రైతులు బండ రమేశ్, శివంది స్వామి, అనంత సాయి, దోమకొండ దేవయ్య కాలువలను స్వచ్ఛందంగా శుభ్రం చేశారు.